**339 వ అధ్యాయం**

# ٣٣٩ - بَابُ كَرَاهَةِ الصَّلَاةِ بِحَضْرَةِ الطَّعَامِ وَنَفْسُهُ تَتُوقُ إِلَيْهِ أَوْ مَعَ مُدَافَعَةِ الأَخْبَثَيْنِ، وَهُمَا الْبَوْلُ وَالْغَائِطُ

# బాగా ఆకలిగా ఉండి అన్నం వడ్డించి ఉన్నప్పుడు, మలమూత్ర విసర్జనకు అత్యవసరంగా వెళ్ళవలసి ఉన్నప్పుడు నమాజ్ చేయటం అవాంఛనీయం

١٧٥٥ - عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «لَا صَلَاةَ بِحَضْرَةِ طَعَامٍ، وَلَا هُوَ يُدَافِعُهُ الأَخْبَثَانِ» رواه مسلم.

1755. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ ఆయిషా (రజి) తెలియజేశారు: అన్నం వడ్డించి ఉన్నప్పుడు, మలమూత్ర విసర్జనకు అత్యవసరంగా వెళ్ళవలసి ఉన్నప్పుడు నమాజు లేదు. *(ముస్లిం)*

*(సహీహ్ ముస్లింలోని మసాజిద్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

నమాజ్ లేదంటే ఆ స్థితిలో మనిషి నమాజ్ చేయకూడదని భావం. అయితే ఈ ఆదేశం అన్నం వడ్డించబడి ఉండి బాగా ఆకలితో ఉన్న వారికే వర్తిస్తుంది. ఆ స్థితిలో అన్నం తినకుండా నమాజ్ చేయమంటే వారు పూర్తి ఏకాగ్రతతో ప్రశాంతంగా నమాజ్ చేయలేరు. అదే విధంగా మలమూత్ర విసర్జనకు అత్యవసరంగా వెళ్ళవలసి ఉన్నప్పుడు ముందు ఆ అవసరం తీర్చుకొని ఆ తర్వాత నమాజు చేయాలి.